GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల/నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు/మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్/మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 200 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 11-01-2025 | పేజీలు : 3

# దిల్లీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్

- అసలైన అంశాలకు దక్కని ప్రాధాన్యం
- ఉచిత విద్యుత్ హామీతో మధ్యతరగతికి వల



**టీ మీడియా, జనవరి 10, ఢిల్లీ బ్యూరో :**
దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపించడం వల్ల రాజకీయ వేడెక్కుతోంది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ఊదరగొడుతున్నాయి. హస్తిన ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో అసలు ప్రజా సమస్యలు తెరమరుగు అవుతున్నాయి. దిల్లీలోని ప్రమాదకర కాలుష్యం, శాంతిభద్రతల అంశం, మహిళలపై నేరాలు, మహా నగరంలోని మౌలిక వసతుల లేమి వంటి అంశాలన్నీ చర్చకు నోచుకోవడం లేదు.

### ఆప్ హామీల వర్షం

మునుపెన్నడూ లేని విధంగా ఈసారి దిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉచిత హామీలను నమ్ముకొని ఎన్నికల క్షేత్రంలోకి దూకింది. లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలోని అన్ని సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. బలంగా ఉన్న బీజేపీని ఢీకొనాలంటే ఉచిత హామీలు మించిన మరో మార్గం ఆప్‌నకు కనిపించడం లేదు. ఆప్ అగ్రనేతలపై అవినీతి కేసుల మరక పడింది. కేంద్ర ప్రభుత్వం వేధింపుల్లో భాగంగానే ఆ కేసులు అని చెబుతూనే, ఉచితహామీలతో ప్రజలకు చేరువయ్యేందుకు అరవింద్ కేజ్రీవాల్ జట్టు యత్నిస్తోంది. ఈ క్రమంలో పలు కీలక ఉచితహామీలను కేజ్రీవాల్ ప్రకటించారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లోని ప్రజలను ఆకట్టుకునేలా ఒక స్కీంను ఆయన అనౌన్స్ చేశారు. సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లకు ఆర్థిక సాయం అందిస్తామని ఆప్ అధినేత తెలిపారు. ఉచితంగా విద్యుత్, విద్య, నీటి వసతి, వైద్య సేవలు, మహిళలకు ప్రజారవాణా వంటి అంశాలను ప్రజలకు వివరించేందుకు 'రేవ్డీ పర్ చర్చా' ప్రచార కార్యక్రమాన్ని ఆప్ నిర్వహిస్తోంది. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళకు ప్రతినెలా రూ.2,100 అందించే ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనను కేజ్రీవాల్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజెన్లకు ఉచిత వైద్యాన్ని అందించే సంజీవని యోజనను ఆయన ప్రకటించారు.

### కాంగ్రెస్ సైతం

కాంగ్రెస్ సైతం వివిధ ఉచిత హామీలతో ఎన్నికల బరిలోకి దూకింది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెలా రూ.2,500 చొప్పున అందిస్తామని అంటోంది. ఇందుకోసం 'ప్యారీ దీదీ యోజన'ను అమలు చేస్తామని చెబుతోంది. దీంతో పాటు జీవన్ రక్షా యోజన ద్వారా రూ.25 లక్షల దాకా బీమా కవరేజీని కల్పిస్తామని హస్తం పార్టీ వెల్లడించింది.

ఉచితాలను కొనసాగిస్తామంటున్న బీజేపీ
ఉచిత హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. వాటిని 'ఫ్రీ కీ రేవ్డీ'లుగా అభివర్ణించారు. అయితే తాము ఎన్నికల్లో గెలిస్తే వాటన్నింటిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఈ సంక్షేమ పథకాల ముసుగులో కుంభకోణాలకు పాల్పడిన వాళ్ల భరతం పడతామన్నారు. ఈ ఎన్నికల్లో నెలకొన్న హోరాహోరీ పోటీ వల్లే ఉచిత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని మోదీ చెప్పారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే పట్టుదలతో ఉన్న రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి. త్వరలోనే బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేయనుంది. అందులోనూ పలు ఉచిత హామీల ప్రస్తావన ఉంటుందని తెలిసింది. ప్రతినెలా 300 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం వంటి హామీలు బీజేపీ మేనిఫెస్టోలో ఉంటాయని సమాచారం.

### అసలైన ప్రజా సమస్యలివీ

దిల్లీలో కాలుష్య సమస్య కొరకరాని కొయ్యగా మిగిలింది. దీనివల్ల హస్తిన ప్రజల ఆరోగ్యాలకు పెనుముప్పు పొంచి ఉంది. 2024 సంవత్సరం నవంబరులో దిల్లీలో గాలి నాణ్యతా సూచి(ఏక్యూఐ) 490 పాయింట్లకు పడిపోయింది. దీనికి పరిష్కారాన్ని సూచించే మార్గాన్ని ఏ ఒక్క పార్టీ కూడా చూపించడం లేదు. దిల్లీకి ప్రధాన జలవనరుగా ఉన్న యమునా నదిలో అమోనియా అధిక మోతాదులో ఉంది. ఆ నీటిని శుద్ధి చేసే ప్లాంట్ల సామర్థ్యం అంతంత మాత్రమే ఉంది. ఫలితంగా దిల్లీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరిపడా నీటి పంపిణీ జరగడం లేదు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు దిల్లీ జలమయం అయింది. ఎన్నో ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పలుచోట్ల ఓపెన్ నాలాలు, డ్రైనేజీల్లో పడి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. రాజేందర్ నగర్‌లో ఉన్న ఒక సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరి ముగ్గురు అభ్యర్థులు మునిగిపోయారు.

అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థని బాగు చేయించడంపై రాజకీయ పార్టీలు ఊసెత్తడం లేదు. దిల్లీపరిధిలో మహిళల పైదాడులు, లైంగిక వేధింపుల ఘటనలు పెరిగాయి. శాంతిభద్రతలను నియంత్రణలో ఉంచే ప్రణాళికలను రాజకీయ పార్టీలు ప్రకటించడం లేదు. దిల్లీలో భారీగా నిరుద్యోగులు ఉన్నారు. వారికి ఉపాధిని కల్పించే పథకాలపైనా పార్టీలు పెద్దగా ఫోకస్ పెట్టడం లేదు. వివిధ ప్రభుత్వ విభాగాల్లోని కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.



# ఎర్రవల్లిలో కేటీఆర్

## ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో మీటింగ్

అన్నింటికీ సిద్ధంగా ఉండాలని సూచించిన గులాబీ బాస్

**టి మీడియా,జనవరి 10,హైద్రాబాద్ బ్యూరో :**
ఫార్ములా–ఈ రేసు కేసులో నిన్న(జనవరి 09న) ఏసీబీ విచారణకు హాజరైన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇవాళ ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిశారు. కొంత మంది ముఖ్యమైన పార్టీ నేతలతో కలిసి ఆయన ఎర్రవల్లిలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. తండ్రితో కాసేపు విడిగా సమావేశమైన కేటీఆర్ విచారణకు సంబంధించిన అంశాలను ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఫార్ములా–ఈ రేసు కేసులో ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలు, ఇచ్చిన సమాధానాలు సహా అన్ని అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకెళ్లినట్లు సమాచారం. న్యాయపరంగా సహా ఇతరత్రా అంశాలపై అనుసరించాల్సిన విధానాలను తన కుమారుడుకి కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

### అన్నింటికీ సిద్ధంగా ఉండాలి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నింటినీ సిద్దంగా ఉండాలని, ప్రజల కోసం అనునిత్యం పోరాడాలని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించినట్లు సమాచారం. కేసులు సహజమేనని ప్రస్తుత ముఖ్యమంత్రి కొంచెం ఎక్కువ చేస్తున్నారని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యతిరేకతను కాంగ్రెస్ మూటగట్టుకొందని కేసీఆర్ చెప్పినట్లు సమాచారం. నేతలందరూ సమస్యల ఆధారంగా ప్రజల్లో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. భేటీ అనంతరం కేటీఆర్ హైదరాబాద్ పయనమయ్యారు. మరోవైపు ఫార్ములా–ఈ రేసు కేసులో విచారణ కోసం ఈనెల 16న కేటీఆర్ ఈడీ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంది.కేటీఆర్‌పై కేసు నమోదు : మాజీ మంత్రి కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏసీబీ కార్యాలయంలో విచారణ అనంతరం అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ కార్యాలయం(తెలంగాణ భవన్)కు ర్యాలీగా పార్టీ నేతలతో కలిసి కేటీఆర్ వెళ్లి ఆయన నిన్న మీడియా సమావేశం నిర్వహించారు.



# ఆదివాసిల సమస్యల పరిష్కరంకు చర్యలు

- గిరిజన సంఘ నేతల తో ప్రత్యేక సమావేశం
- పాల్గొన్న మంత్రి సీతక్క

**టి మీడియా,జనవరి 10,హైద్రాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్రాష్ట్రసచివాలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను

మిగతా 3లో..

# మీరు వెళతారా నన్ను రమ్మంటారా

- జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కూల్ వార్నింగ్
- కొత్త పథకాల అమలుపై దిశానిర్దేశం



**టి మీడియా,జనవరి 10,హైద్రాబాద్ బ్యూరో :**
రిపబ్లిక్ డే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రూషియల్ డే కాబోతోంది. ఏడాది పాలన విజయోత్సవాల్ని వైభవంగా జరుపుకున్న రేవంత్ ప్రభుత్వానికి.. ఇది నెక్స్ట్ వెర్షన్ కాబోతోంది. రైతుభరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. ఇందిరమ్మ ఇళ్లు.. ఇలా అనేక పథకాలకు ఈనెల 26ను ముహూర్తంగా పెట్టుకుని.. ముందుకెళ్తున్న సీఎం రేవంత్.. ఆ పథకాల అమలును కూడా సీరియస్‌గా తీసుకున్నారు. అందులో భాగమే.. శుక్రవారం(జనవరి 10) జరిగిన కలెక్టర్ల సదస్సు.కొత్త పథకాల అమలుపై దిశానిర్దేశం చేయడమే ఎజెండాగా సచివాలయంలోని ఏడో అంతస్తులో కలెక్టర్లతో భేటీ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కూడా సరిగ్గా మానిటర్ చేయలేరా.. కనీసం ఫీల్డ్ విజిట్ చేయాలన్న కామన్‌సెన్స్ కూడా లేదా.. మరీ ఇంత అలసత్వమా..? అని కలెక్టర్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరాలంటే ఈ పనితీరు సరిపోదన్నారు. మీరు మారాలి.. అంటూ స్ట్రాంగ్ డోస్ ఇచ్చారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా%% చెడ్డపేరు వచ్చినా కలెక్టర్ల పెర్ఫామెన్సే కీలకం కనుక.. కొత్త పథకాల అమలుపై దిశానిర్దేశం కోసం కలెక్టర్లకు స్పెషల్ క్లాస్ తీసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

### కులగణన సర్వే ప్రగతిపై అభినందనలు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కులగణన సర్వే 96 శాతం పూర్తి చేయడంపై జిల్లా కలెక్టర్లను సీఎం అభినందించారు. "ప్రజల కోసం కష్టపడటం కలెక్టర్ల కర్తవ్యం. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది," అని ఆయన పేర్కొన్నారు. "మేము గతంలోనే క్షేత్రస్థాయి పర్యటనల ఆదేశాలు ఇచ్చాం. కానీ, కొంతమంది ఇంకా ఆఫీసుల్లోనే కూర్చునే పని చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాలయాపన చేయకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలి," అని సీఎం రేవంత్ అన్నారు.

### ప్రతిష్ఠాత్మక పథకాలకు ప్రిపరేటరీ వర్క్

జనవరి 11 నుండి 15 లోగా ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు కావలసిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జనవరి 26 న ప్రభుత్వం పేదల కోసం కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రారంభించబోతోందని ప్రకటించారు. ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి. వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నామని సీఎం చెప్పారు.

### అనర్హులకు సంక్షేమం కట్టడికి చర్యలు

ముఖ్యంగా రైతు భరోసా అమలు కలెక్టర్లకు బిగ్ ఛాలెంజ్ కాబోతోంది. వ్యవసాయానికి యోగ్యమైన భూములన్నింటికీ ఎకరానికి ఏటా 12వేల రూపాయలు ఇవ్వాలన్నది కేబినెట్ నిర్ణయం. రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు, మైనింగ్, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పరిశ్రమలకు ఇచ్చిన భూముల్ని ఎలా వేరు చేయాలి.. అనే అంశంపై చర్చ జరిగింది. కోటీ 39లక్షల ఎకరాల్లో వానాకాలం పంటలు సాగైనట్లు వ్యవసాయ శాఖ దగ్గర ఇప్పటికే ఓ లెక్కుంది. వెరసి, అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని, అనర్హులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలన్న సీఎం, "భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుంది," అని స్పష్టం చేశారు. అలాగే.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో భూమిలేని రైతు కూలీలకు ఈనెల 26 నుంచి ఏటా 12 వేల రూపాయలు ఇవ్వనుంది ప్రభుత్వం. ఈ పథకం కోసం కౌలు రైతుల జాబితా ఎలా సిద్ధం చేయాలో కలెక్టర్లతో చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. భూమి లేని పేద రైతు కూలీ కుటుంబాలు రాష్ట్రంలో సుమారు 11 లక్షలు ఉన్నారన్నది ఒక ప్రాథమిక అంచనా.

### సమగ్ర తనిఖీలతో చర్యలు


జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ జరగనుంది. ఇందుకోసం ఈనెల 15 నుంచి దరఖాస్తులు స్వీకరించబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై కూడా కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. కొత్త కార్డుల కోసం సుమారు పది లక్షల కుటుంబాల నుంచి దరఖాస్తులు రావచ్చని తెలుస్తోంది. అటు.. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల పరిశీలన జరుగుతోంది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నది ప్రభుత్వం ఆలోచన. కొత్త పథకాల అమలులో అలసత్వం వహిస్తే తీవ్ర చర్యలుంటాయని సీఎం హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఇప్పటికీ కొందరు అధికారులు బీఆర్ఎస్ జమానాలో ఉన్నట్టే భావిస్తున్నారని, వాళ్లపై నజర్ పెట్టాల్సి ఉందని రేవంత్‌రెడ్డి సూచించారట. అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి సదస్సు ముగింపు సందర్భంగా ముఖ్యమైన హెచ్చరికలు చేశారు. జనవరి 26 తరువాత తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్ హెచ్చరించారు.

### సామాజిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారి ప్రభుత్వ హాస్టల్స్‌ను సందర్శించి, రాత్రి బస చేయాలని సీఎం సూచించారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపాలన్నారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తూనే, వారి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడం లక్ష్యమని, ఆ మార్పును సాధించేందుకు కలెక్టర్లు మరింత కృషి చేయాలని కోరారు.

# విరాళాల సేకరణలో తెలుగు ప్రాంతీయ పార్టీలు

- అత్యధికంగా బీఆర్ఎస్
- తర్వాత స్థానాల్లో వైసీపీ, టీడీపీ
- నివేదిక విడుదల చేసిన ఏడీఆర్



మిగతా 3లో..

# ఇష్టారాజ్యంగా ఉంటే తొక్కి నార తీస్తా

3లో..

# తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల

# ఇష్టారాజ్యంగా ఉంటే తొక్కి నార తీస్తా

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**టీ మీడియా, జనవరి 10,పిఠాపురం :**
ఆరు నెలలు అయింది.. హనీమూన్ ముగిసింది.. ఇప్పటికీ మేలుకోకపోతే మేటర్ సీరియస్సే.. అంటూ అధికారుల సీటు కింద హీటు పెంచేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. ఇప్పటిదాకా నేను ప్రశ్నించా..ఇకమీదట మీరు ప్రశ్నించండి అంటూ ప్రజానీకానికి బంపరాఫర్ ఇచ్చారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇస్తూనే.. ఆ విధంగా ప్రజలకూ భరోసానిచ్చే ప్రయత్నం చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో మినీ గోకులాన్ని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం పిఠాపురంలోని సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అయితే ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇస్తూనే.. ఆ విధంగా ప్రజలకూ భరోసానిచ్చే ప్రయత్నం చేశారు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్.ఏపీలో కూటమి సర్కార్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శక్తిపీఠం మీద ఆన పెట్టి చెప్తున్నా.. చాలా స్పష్టంగా ఉన్నా అని పవన్ అన్నారు. మరో15ఏళ్ల కంటే ఎక్కువ కాలం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అధికారం అలంకారం కాదన్న పవన్.. బాధ్యత అని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. అలాగే లా అండ్ ఆర్డర్ విషయంలో ఇష్టారాజ్యంగా ఉంటే మాత్రం తొక్కి నార తీస్తా అని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.ఇదిలావుంటే, పిఠాపురం నుండే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల సబ్సిడీలో నిర్మించిన 12,500 మినీ గోకులాలను పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం జరిగి సభలో పవన్ ప్రసంగించి ఈ వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి, విధివిధానాలను వివరించారు. పవన్ పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఫార్ములా-ఇ రేస్ కేసు విచారణలో ఉత్కంఠ

- బిఎల్ఎన్ రెడ్డి నుంచి ఏసీబీ కీలక సమాచారం

**టీ మీడియా, జనవరి 10, హైదరాబాద్ బ్యూరో:**
ఐఏఎస్ అరవింద్ కుమార్, నిన్న కేటీఆర్.. బీఎల్ఎన్ రెడ్డి. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏసీబీ ఇన్వెస్టిగేషన్ స్పీడందుకుంది. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఇంటరాగేషన్.. ఇంటర్ లింక్స్‌తో సాగుతోంది. A2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్‌ని మొన్న



విచారించిన ఏసీబీఆయన స్టేట్‌మెంట్ ఆధారంగా A1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నిన్న ప్రశ్నించింది ఏసీబీ. రెండు సెషన్లు సుమారు 7 గంటలపాటు కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. కేబినెట్ ఆమోదం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఎందుకు నగదు బదిలీ చేశారు.. ఎంత మొత్తంలో నిధులను ట్రాన్స్‌ఫర్ చేశారు.. లిఖితపూర్వక ఆదేశాలు ఏమైనా ఇచ్చారా.. అంటూ కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఆయన స్టేట్‌మెంట్ కూడా రికార్డ్ చేశారు.ఇక ఇప్పుడుఎ1, ఎ2 స్టేట్‌మెంట్ ఆధారంగా.. బీఎల్ఎన్ రెడ్డిని విచారించారు ఏసీబీ అధికారులు. నిధులు చెల్లింపు కోసం అనుమతి ఎందుకు తీసుకోలేదు.. విదేశాలకు నిధులు చెల్లించాలంటే ఆర్ బిఐ అనుమతి తీసుకోవాలన్న కనీస విషయం తెలియదా ఎవరు ఆదేశిస్తే ప్రొసీడింగ్స్ పూర్తి చేశారు. అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మొత్తంగా ఈ ఇంటర్ లింక్ ఎంక్వైరీతో అధికారులు ఏం తేలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు

- జిల్లా ఎస్పీరావుల గిరిధర్




**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..జరభద్రం

- గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు




**టీ మీడియా, జనవరి 10, రామగుండం:**
మన తెలుగు వారికి సంక్రాంతి అనేది ఎంతో ప్రత్యేకమైన పండుగ.భోగి మంటలు, కోడి పందాలు, హరికథలు, గంగిరెద్దుల ఆటలు, పిండి వంటలు, ముగ్గులు ఇలా పల్లెటూర్లలో సంక్రాంతి హడావుడి నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. అందుకే పట్టణాల్లో ఉన్న వారంతా సంక్రాంతి పండుగను తమ సొంతూరులో ఆనందంగా జరుపుకోవాలని భావిస్తుంటారు. ఇక సంక్రాంతి సీజన్ స్టార్ట్ అయిందంటే నగరాల్లోని పలు ప్రాంతాలు, కాలనీలు నిర్మానుష్యంగా మారుతుంటాయి. ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో పట్టణాల్లో ఉన్నవారంతా పండక్కి ఊరెళ్తుంటారు.అయితే సంక్రాంతి పండుగ రాబోతుండటంతో ఊరెళ్తున్నవారికి గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు జరభద్రం బాస్ అంటూ అలర్ట్ మెసేజ్ ను జారీ చేశారు. ప్రజలు ఊరి బాట పట్టడంతో దొంగలు తమ చేతి వాటం ప్రదర్శిస్తుంటారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి మొత్తం ఊడ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతికి ఊరెళ్లేవారు ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు హెచ్చరించారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా,ఫోన్ నంబర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని.సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని.నగలు,నగదు ఇంట్లో పెట్టవద్దని కీలక సూచనలు చేశారు.అలాగే ఇంటి తాళాలు పూల కుండీలు,షు రాక్స్,డోర్ మాట్స్ కింద పెట్టకండి.ఇంటి తాళాలు విలువైన,వస్తువులు మీ వెంటే తీసుకెళ్లండి. వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేయండి.పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పండి. ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండి. సీసీ కెమెరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండండి.డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోండి.ఊరెళుతున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయకండి.కొత్త వ్యక్తులు కదలికపై 100కు డయల్ చేసి సమాచారాన్ని ఇవ్వండి. పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలు నియంత్రించడం సులభం అని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు.



# పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 10, మక్తల్ :**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా శ్రీరంగాపురం పాండురంగ స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ నీలం మధు ముదిరాజ్‌అనంతరం ఎమ్మెల్యేకు దేవస్థాన కమిటీ తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న నాయకులు

**టీ మీడియా, జనవరి 10, చిన్నంబావి:**
మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ రావు, మందడి చిదంబర్ రెడ్డి, లు కలిసి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తనూరు, గ్రామంలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి, ని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, పురేందర్, రాజేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**టీ మీడియా, డిసెంబర్ 10, ఆత్మకూరు:**
మండలం గుంటుపల్లి గ్రామంలో నడిమింటి కాశీం అన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని 5000 రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బిజెపి సీనియర్ నాయకుడు కంబలాపురం రాము. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు కాశమన్న కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు అశోక్, గుంటిపల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్, ఎద్దుల రాజు ఎల్లన్న, మనోహర్, రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి




**టీ మీడియా,జనవరి 10,గోదావరిఖని :**
సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపివ్వడం జరిగింది.ఇందులో భాగంగా శుక్రవారం రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ... ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ప్రకటించాలి అని అన్నారు.ఎన్నికలకు ముందు ఆ హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయలు ప్రకటన చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, సమ్మె హామీలు అమలు చేయాలని,సౌకర్యాలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ సర్వే బిల్లులు చెల్లించాలని, అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మహిళలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ వివిధ పీహెచ్సీల నుండి ఆశ వర్కర్లు పుష్పలత, రాజ కుమారి, పద్మ, సృజన, శ్రీలత, సావిత్రి, రాధ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు



**టీ మీడియా ,డిసెంబర్ 10, ఆత్మకూరు:**
అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా స్కూల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు గంధం కళావతమ్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా విద్యార్థులు చక్కగాముగ్గులు వేసి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత స్థానం ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా స్కూల్ ఉపాధ్యాయులు పద్మమ్మ ఆనందలక్ష్మి, శ్రావణి,జ్యోతి వరలక్ష్మి,మాసుం బి, శ్రీలత స్కూల్ సిబ్బంది వెంకటేష్ పాల్గొన్నారు.

# సాగుభూమి కోసం గిరిజనుల మహా పాదయాత్ర



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
మామిడిమాడ పరిసర తాండలలో సాగు చేసుకుంటున్న 426 ఎకరాల భూమి పట్టాలు చేయాలని దాదాపు 24 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.మాజీ ఎం.పీపీ కృష్ణా నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల.ఆంజనేయులు ఆధ్వర్యములో ఈ పాదయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ మాట్లాడుతూ 150 సంవత్సరాలుగా మేము భూమి సాగు చేసుకుంటున్నామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రభుత్వానికి నివేదిక అందజేసి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కృషి చేశారని ప్రభుత్వం కూడా సీలింగ్ చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట రాములు ,పుట్ట .ఆంజనేయులు,నందిమల్ల. అశోక్,జాత్రు నాయక్, పద్మ,నిక్సన్,పరమేశ్వర చారి పాల్గొన్నారు.

# ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ వైద్యం




**టీ మీడియా,జనవరి 10,గోదావరిఖని :**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,రెండవ డివిజన్ పీకే రామయ్య కాలనీ కి చెందిన బలిద్ బిహారీ గత కొద్దీరోజులుగా బోధకాలు ఇన్ఫెక్షన్ తో బాధపడుతుండగా పేషెంట్ విషయాన్ని రెండోవ డివిజ్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ గోదావరిఖని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆర్ఎమ్ఓ డాక్టర్. చంద్రశేఖర్ కు తెలపగానే వెంటనే స్పందించిన డాక్టర్ చెంద్రశేఖర్ బాధితుడు ఉండే పీకే రామయ్యా కాలనీలో నివాసం ఉంటున్న బలిద్ బిహారీ ఇంటి వద్దకు వెళ్లి అతన్ని పరీక్షించి,ప్రతి వారం ని దగ్గరకు మా మెడికల్ సిబ్బంది వచ్చి డ్రెస్సింగ్ చేసి కావలసిన మందులు ఇస్తారని పేసెంట్ కు ధైర్యం చెప్పి పీకే రామయ్యా కాలని బస్తి దవాఖాన మెడికల్ ఆపిసర్ ను పిలిచి బాదితున్ని ప్రతి రోజు పేసెంట్ ను చూడాలని చూసించారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ... రామగుండంలో నియోజకవర్గంలో రాజన్న పాల నడుస్తుందని ఏ పేదవారికి ఆపద వచ్చిన సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసి వారి ఇంటి వద్దకే అధికారులు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కారం చేయాల్సిందిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనేక సార్లు ప్రభుత్వ అధికారుల రివ్యూ మీటింగ్ లో అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే రెండో డివిజన్ లోని బలిద్ బిహారీ విషయం తెలుపగానే వెంటనే స్పందించి వారి ఇంటి దగ్గర వచ్చి వైద్యం అందించిన గోదావరిఖని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ ఆర్ఎమ్ఓ డాక్టర్. చెంద్రశేఖర్,బస్తి దవాఖాన మెడికల్ అపిసర్ నర్మదా, స్టాప్ నర్స్ పర్జనా,కు డివిజన్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానాని కాంగ్రెస్ పార్టీ రెండోవ డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ తెలిపారు.




# బిజెపి పట్టణ ,రూరల్ అధ్యక్షులు ఎన్నిక

**టీ మీడియా, డిసెంబర్ 10 ,ఆత్మకూరు :**
భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ అమరచింత పట్టణ నూతన అధ్యక్షులుగా నారాయణపేట జిల్లాలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఎన్నుకున్నారు. అమరచింత పట్టణ రూరల్ అధ్యక్షురాలిగా మంగ లావణ్య, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడిగా అశోక్ భూపాల్ లను రాష్ట్ర కమిటీ ఎంపిక చేశారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జిల్లా అధ్యక్షుడు పడాకుల శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి లు వీరికి నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర నాయకులు తమపై నమ్మకం ఉంచి పెద్ద బాధ్యతను అప్పజెప్పారని ఈ బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తామని, మండల అధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని ఖమ్మం మండలాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల అధ్యక్షులు అన్నారు. తమన్ ఎన్నిక చేసిన జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు వీరికి బిజెపి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# యోగా ధ్యానం ద్వారా ఏకగ్రత పెంచుకోవాలి



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆత్మకూర్, అమరచింత కేజీబీవిలో ప్రేమ ఒనోటివా యొక్క స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా హియోనల్ పిగ్రోమ్ ను పల్లా శ్రీనివాసులు జిఈసిఓ, జిఈడివో ఆధ్వర్యంలో సుబ్బలక్ష్మి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పుడే లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన మార్గాలను ఆసక్తితో తెలుసుకుని, అవకాశాలను కల్పించుకొని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి బలాలను తెలుసుకొని బలహీనతలను అధిగమించి విధ్యార్థులు ఇతరులపై ఆధారపడకుండా, వారే ఎదుట వారికీ సహాయపడే విధంగా చదవాలని కొందరి జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు చక్కగా వివరిస్తూ విద్యార్థులను ఉత్తేజిత పరిచారు విద్యార్థులకు చక్కగా మార్గనిర్దేశం చేశారు.యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు.మంచిగా చదువుకుంటే, ప్రస్తుతం అభివృద్ధి చెందిన టెక్నాలజీని ఉపయోగించుకొని లక్ష్యాలు సులభంగా చేరుకోవాలని సూచించారు. సుబ్బలక్ష్మి విద్యార్థులకు అందుబాటు ఉంటు అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సమయం వృథా చేసుకోకుండా చక్కటి ప్రణాళికలో, వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సుచించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు ఎనో అడ్డంకులు ఎదురైనా అధిగమించి సాధించాలని సూచించారు.

# జాతీయ సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన నివేదిత



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో గల నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి. మణికంఠ, జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎస్. వి. కె. యం. పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి మణికంఠ తయారు చేసిన టైమర్ ను మొబైల్ వాడకంలో వుపయోగించడం ద్వారా గంటల తరబడి ఛార్జింగ్ పెట్టడం వలన బ్యాటరీ వెడెక్కడం, పాడైపోకుండా వుంటుందని, ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కూడా ఉపయోగించవచ్చని వివరించాడు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎంపిక్కెన నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి. మణికంఠ సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ ఆకుల లక్ష్మి, యాజమాన్య బృందం ప్రిన్సిపాల్ , సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో పాత బజార్ 3 వ వార్డుకు చెందిన ఖమూరు నిస్స బేగం శుక్రవారం మరణించడం జరిగింది. స్థానిక నాయకులు ఆర్.బి రవి సాగర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు కైసర్ బాయ్, ఖాన్ భాయ్, రావుల వెంకటేష్, నరేష్ సాగర్ అందరూ కలిసి మరణించిన ఖమూరునిస్స బేగం మృతదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా పాత బజార్ 5 వ వార్డుకు చెందిన కురువమ్మ అనారోగ్యం బాగులేక ఈరోజు మరణించడం జరిగింది. స్థానిక నాయకులు తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. నాయకులు కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ రవి యాదవ్, టీపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఈరపోగు శ్రీనివాసులు, గొర్ల అనిల్ , ఈరపోగు అంజి, అస్లాం ఇర్ఫాన్, సమీర్ , విశ్వం బాబు, రాజు అందరూ కలిసి మరణించిన కురువమ్మ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం హరిజనవాడ 21 వ వార్డుకు చెందిన మన్నెమ్మ మరణించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

# ఉత్తరద్వార దర్శనం మోక్షదాయకం

- దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
ఉత్తరద్వార పర్వదినం సందర్భంగా పట్టణ బ్రాహ్మణ వీధిలో ఉన్న విఠలేశ్వర పాండు రంగస్వామిని వార్డు కౌన్సిలర్ బండారు.కృష్ణ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరద్వారం దర్శనం మోక్షదాయకం అని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా ఆశీర్వదించాలని పాండురంగ స్వామినీ వేడుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ,మురళీ శర్మ సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్,నందిమల్ల.అశోక్,కె.మాణిక్యం, ఉంగ్లమ్. తిరుమల్, నాగన్న యాదవ్, చిట్యాల. రాము,డాక్టర్. డ్యానియల్,పి.శ్రీనివాసులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డిఎం లా కాలేజ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం



**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో ఉన్నటువంటి హెచ్డిఎం లా కాలేజ్ ఆధ్వర్యంలో మహిళా శిశు, వికలాంగుల, వయా వృద్ధుల బాల సదనంలో ఉన్నటువంటి పిల్లలందరికీ వాటర్ బాటిల్స్, టిఫిన్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేశారు, హెచ్ డి ఎం లా కాలేజ్ ప్రిన్సిపల్ భాస్కర్ మాట్లాడుతూ మానవ దృక్పథంతో ప్రతి అందరూ ముందుకు రావాలి అన్ని చిల్డ్రన్ హోమ్ లో నివసిస్తున్న పిల్లలు మన వంతు సహాయ సహకారాలు అందించాలి, మనలో వారిని కలుపుకొని ప్రయోజకులు అయ్యేలాగా తీర్చిదిద్దా సమాజంలో పేరు ప్రఖ్యాతలు వచ్చేలాగా నిలువాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ నర్మదా, విజయ్ కుమార్, రాఘవేంద్ర, ఆఫీస్ సిబ్బంది, వినోద్,నిఖిల్ పాల్గొన్నారు.

# తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల

- **మకరజ్యోతి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు**



**టీ మీడియా, జనవరి 10, శబరిమల :**

ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా కలకలం రేగింది. తిరుపతి ఘటన నేపథ్యంలో.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కలవరం మొదలైంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి ఘటన నేపథ్యంలో%ౌ%అన్ని ఆలయాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. భారీ జన సందోహాలు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. దేశంలో పలు ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో గతంలోనూ ఎన్నో తొక్కిసలాట ఘటనలు జరిగాయి. వదంతులు, భయాలు, కొందరి తొందరపాటు చర్యలతో ఎన్నో ప్రాణాలు గాల్లో కలిశాయి. దక్షిణాదిలో ప్రసిద్ధిచెందిన కేరళ శబరిమల పుణ్యక్షేత్రంలో జరిగిన విషాదాన్ని ఇప్పటికీ ఎవరూ మరిచిపోలేదు. 2011 జనవరి 14న జరిగిందీ దారుణం. శబరిమల పరిధిలోని పుల్లమేడు దగ్గర భక్తుల పైకి జీపు దూసుకెళ్లటం తొక్కిసలాటకు కారణమైంది. ఈ దుర్ఘటనలో 104మంది మరణించారు. మకరజ్యోతి దర్శనాల్లో తొక్కిసలాటలు, చావు కేకలతో అప్పట్లో కేరళ ఉలిక్కిపడింది. తిరుపతి ఘటనతో, మరోసారి గత విషాదాలను, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంది శబరిమల. ఇక మకరవిళక్కు.. జనవరి 14వ తేదీన సంక్రాంతి నాడు రానుంది. ఆ రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు.. మకరజ్యోతి ముమ్మార్లు కనిపిస్తుంది. ఇప్పటికే లక్షలాది మంది భక్తులతో శబరిమల కిటకిటలాడుతోంది. ఇక మకర జ్యోతి దర్శనం ఇచ్చే రోజున ఆ జన సందోహం.. మరింత భారీగా పెరగనుంది. ఆ సమయంలో ఎలాంటి తోపులాటలు, తొక్కిసలాటలకు తావు ఇవ్వకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. మకర జ్యోతి దర్శనం కోసం ఇప్పటికే శబరిమలకు లక్షలాదిగా పోటెత్తారు భక్తులు. అయితే తిరుపతి తొక్కిసలాట ఘటనతో శబరిమల ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. మకరజ్యోతి నాడు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆన్‌లైన్ దర్శనాల టికెట్ల సంఖ్యను అధికారులు కుదించారు. జనవరి 13వ తేదీన 50 వేల మందికి ఆన్‌లైన్ స్లాట్లు కేటాయించారు. జనవరి 14వ తేదీన 40వేలమందికి, 15న 60 వేలమంది.. ఆన్‌లైన్ దర్శన టికెట్లను బుక్ చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శబరిమల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

# విరాళాల సేకరణలో తెలుగు ప్రాంతీయ పార్టీలు

- **అత్యధికంగా బీఆర్ఎస్**
- **తర్వాత స్థానాల్లో వైసీపీ, టీడీపీ**
- **నివేదిక విడుదల చేసిన ఏడీఆర్**



**టి మీడియా,జనవరి 10,హైద్రబాద్ బ్యూరో :**

విరాళాల సేకరణలో ప్రాంతీయ రాజకీయ పార్టీలు దూసుకుపోయాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వాటికి రూ.200 కోట్లకుపైగా విరాళాలు వచ్చాయి. ఈ మేరకు వివరాలతో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఒక నివేదికను విడుదల చేసింది. విరాళాల సేకరణలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ)తో పాటు జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), హరియాణాకు చెందిన జననాయక్ జనతా పార్టీ (జేజేపీ), మమతా బెనర్జీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో నిలిచాయి. మునుపటితో పోలిస్తే ఈ పార్టీలకు విరాళాలు గణనీయంగా పెరిగాయని ఏడీఆర్ వెల్లడించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2021-2022)తో పోలిస్తే జేఎంఎం విరాళాలు 3,685 శాతం, జేజేపీ విరాళాలు 1,997 శాతం, టీడీపీ విరాళాలు 1,795 శాతం మేర పెరిగాయి. ఇక ఇదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ విరాళాలు 99.1 శాతం, శిరోమణి అకాలీ దళ్ విరాళాలు 89.1 శాతం తగ్గాయి. 28 ప్రాంతీయ పార్టీలకు 2,119 విరాళాల ద్వారా రూ.216.76 కోట్లు సమకూరాయని ఏడీఆర్ చెప్పింది.

**బీఆర్ఎస్ నంబర్ 1**

అత్యధికంగా రూ.154.03 కోట్ల విరాళాలతో తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఈ జాబితాలో 1వ స్థానంలో నిలిచింది. 47 మంది దాతల నుంచి ఈ విరాళాలు బీఆర్ఎస్‌కు అందాయి. రూ.16 కోట్ల విరాళాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కేవలం ఐదుగురు దాతల నుంచి ఈ విరాళాలను వైఎస్?ఆర్?సీపీ సేకరించింది. టీడీపీకి రూ.11.92 కోట్ల విరాళాలు వచ్చాయి.

**90.56 శాతం విరాళాలు ఈ పార్టీలకే**

ప్రాంతీయ పార్టీలకు విరాళాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయంలో 90.56 శాతం బీఆర్ఎస్, వైఎస్సార్ సీపీ, టీడీపీ, డీఎంకేలకే దక్కింది. ప్రాంతీయ పార్టీలకు వచ్చిన విరాళాల్లో అత్యధికంగా(దాదాపు 78 శాతం) రూ.169.2 కోట్లు కార్పొరేట్, వ్యాపార సంస్థల నుంచే సమకూరాయి. వ్యక్తిగత దాతల నుంచి రూ.45.24 కోట్ల విరాళాలు వచ్చాయి. 40 మంది కార్పొరేట్ దాతల నుంచి బీఆర్ఎస్ పార్టీకి రూ.138.97 కోట్ల విరాళాలు అందాయి. ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాల్లో దాదాపు రూ.107.09 కోట్లు దిల్లీ కేంద్రంగా ఉండ్టే దాతల నుంచే వచ్చాయి. తర్వాతి స్థానాల్లో తెలంగాణ (రూ.62.99 కోట్లు), ఆంధ్రప్రదేశ్ (రూ.8.39 కోట్లు) ఉన్నాయి.

2022-23 ఆర్థిక సంవత్సరంలో తమకు విరాళాలు అస్సలు రాలేదని బిజూ జనతాదళ్(బీజేడీ), జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటించాయి. ప్రాంతీయ పార్టీలకు వచ్చిన మొత్తం విరాళాల్లో కేవలం 0.099 శాతమే నగదు రూపంలో అందాయి. 43 మంది దాతలు రూ.21.45 లక్షలను నగదు రూపంలో పార్టీలకు విరాళం ఇచ్చారు. అత్యధికంగా కేరళలో రూ.9.09 లక్షల నగదు విరాళాలు, బంగాల్‌లో రూ.5.91 లక్షల నగదు విరాళాలు వచ్చాయి.

**ఆ విరాళాల వివరాలు లేవు!**

రాజకీయ పార్టీలకు రూ.20వేలకుపైగా చందాలను అందించే వారి వివరాలను తప్పకుండా వెల్లడించాలని ఎన్నికల సంఘం నిబంధనలు చెబుతున్నాయి. అయితే కొన్ని పార్టీలు తమకు విరాళాలను అందించిన దాతల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించడంలో తీవ్ర జాప్యం చేశాయని తెలిపింది. 57 ప్రాంతీయ పార్టీలకుగానూ 18 పార్టీలే తమ విరాళాల సమగ్ర సమాచారాన్ని నిర్దిష్ట గడువులోగా ఈసీకి అందించాయని పేర్కొంది. ఈ వివరాలను 17 ప్రాంతీయ పార్టీలు కనిష్ఠంగా 2 రోజులు ఆలస్యంగా, గరిష్ఠంగా 164 రోజులు ఆలస్యంగా ఎన్నికల సంఘానికి అందించాయి. దాతల పాన్‌కార్డుల సమాచారాన్ని ఇవ్వకుండానే రూ.96.2 లక్షల విరాళాలను పొందినట్లు ఐదు ప్రాంతీయ పార్టీలు ప్రకటించాయి. ఈ పార్టీలకు వచ్చిన రూ.3.36 కోట్ల విరాళాలను అందించిన దాతల చిరునామా వివరాలను వెల్లడించలేదు. 204 మంది దాతల నుంచి వచ్చిన రూ.165.73 కోట్లు విలువైన చందాలను ఏ పద్ధతిలో పొందారనే వివరాలను కూడా బహిర్గతం చేయలేదు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి

**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామునే ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు. అనంతరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి ప్రజలు సుఖశాంతులతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని వెంకటేశ్వర స్వామి యొక్క ప్రత్యేకమైన భక్తి ప్రజల మీద ఉండాలని ఆయన కొనియాడారు.





# బస్సు ఢీకొని వాహన దారులకు తీవ్ర గాయాలు

**టీమీడియా10,ఎండపల్లి:**




మండల కేంద్రంలోని జగిత్యాల వెళ్లే రహదారి పక్కన వున్నా మహాలక్ష్మి వైన్స్ ముందు ధర్మారం గ్రామానికి చెందిన సాయి మణికంఠ ప్రవేట్ స్కూల్ కు సంబంధించిన స్కూల్ బస్సు అతి వేగంతో ముందు వెళ్తున్న ధ్విచక్ర వాహనాన్ని వెనక నుండి డికోట్టగా ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ధర్మారం గ్రామానికి చెందిన పెద్ది రవి,54,తిరుపతి 52,కు తీవ్ర గాయాలై ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు చికిత్స నిమిత్తం 108, వాహనంలో ఆస్పత్రికి తరలించారు. స్థానికుల వివరాల ప్రకారం స్కూల్ బస్సు అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్సై ఉమాసాగర్ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి

**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**

మున్సిపల్ చైర్మన్ సాయికరుణశ్రీని పరామర్శించిన మాజీ మంత్రి. పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల. సాయికరుణశ్రీ మామ ఎద్దుల.రాములు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్ళి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాములు కష్టపడి ఎదిగారని వారు తనకు ఆప్తుడని రాములు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను అని అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నిరంజన్ రెడ్డి వెంట వనం.రాములు, కర్రెస్వామి,దిలీప్ రెడ్డి,ఎల్లారెడ్డి, గోపిబాబు,సాయి రెడ్డి, సంతోష్,వడ్డే.రమేష్ తదితరులు ఉన్నారు.



# అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్రలో ఎమ్మెల్యే

**టీ మీడియా ,జనవరి 10 ,ఆత్మకూర్:**

మాజీ రాష్ట్రపతి,విద్య వేత్త,శాస్త్రవేత్త దివంగత శ్రీ అబ్దుల్ కలామ్ పేరు మీద కలామ్ స్ఫూర్తి యాత్ర లో భాగంగా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక, శాస్ర విజ్ఞాన్ని పెంపొందించేలా చేపట్టిన కలామ్ స్ఫూర్తి యాత్ర టీమ్ ను అబిందించారు. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల ఎమ్మార్వో, ఏం ఈ ఓ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి, రవీందర్ రెడ్డి, శరణప్ప, వివేక వర్ధన్ రెడ్డి,రవి సంజీవ్ రెడ్డి, అయ్యపు రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసిల సమస్యల పరిష్కరంకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి...)


ముఖ్యమంత్రి గారికి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి. స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నాం. అలాగే ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలి. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నాం.

విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి. ఇప్పటికే మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి.

ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలి. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశంలో మంత్రి ధనసరి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆదివాసీ సంఘాల నేతలు ఆత్రం సక్కు , గోడం గణేష్ గా, మేస్రం మనోహర్ , మర్స్ కోల తిరుపతి గారు , టేకం భాస్కర్ , జుగున్క దేవు సర్మేది , కొడప హన్నుపటేల్ , ఆద అమృతరావు గారు, మేస్రం మోతీరాం గారు, ఆత్రం సుగుణ గారు, ప్రొ. గుమ్మడి అనురాధ గారు, ప్రొ. అప్క నాగేశ్వర రావు , ప్రొ. రేగ రాజేందర్ గారు, ప్రొ. సిదం కిశోర్ గారు, సిదం జగ్ను , ఆత్రం లక్ష్మణ్ గారు, సోయం భీంరావు గారు, సిదం అర్జు గారు, బుర్సా పోచయ్య , మేస్రం గంగారాం తో పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

# బీజేపీ పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపిక

**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**



బీజేపీ పార్టీ వనపర్తి మండల అధ్యక్షునిగా రెండోసారి సంద వెంకటేష్ నన్ను ఎంపిక చేసిన సందర్భంగా గత సంవత్సర కాలంలో పార్టీ అప్పజెప్పిన పార్టీ బాధ్యతలను పాటిస్తూ సభ్యత్వ నమోదును అదేవిధంగా క్రియాశీల సభ్యులలో అత్యధిక సభ్యత్వాలు చేసి మండలంలోని 40 బూత్ లలో మెజారిటీ గా పూర్తి చేసిన తర్వాత ఇప్పుడు నూతన మండల అధ్యక్షునిగా మళ్లీ నన్ను ఎంపిక చేయడం సంతోషదాయకం, నాపై పార్టీ పెట్టిన నమ్మకానికి పార్టీని ఇంటింటికి చేర్చే బాధ్యత నాపై ఉందని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేస్తానని తెలియజేస్తూ మరో మారు నన్ను మండల అధ్యక్షునిగా అవకాశమిచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు డి. నారాయణ కోర్ కమిటీ సభ్యులకు రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మెంటపల్లె పురుషోత్తం రెడ్డి , లోకనాథ్ రెడ్డి , రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి పెద్దిరాజుకి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

# పేద ప్రజల మనిషి ఎమ్మెల్యే

- **చనిపోయిన కుటుంబాలకు 5000 రూపాయల సహాయం**

**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ పరిధిలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అయినా ఎమ్మెల్యే కాలం నుండి ఇప్పటి వరకు మేఘన అభయస్తం పేరుతో కొన్ని వందల మందికి 5000 చొప్పున ఆర్థిక సాయం చేసిన మహానీయుడు మా పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా పెద్దన్న మెగా రెడ్డి అన్న చనిపోయిన కుటుంబాలకు ఇస్తున్నటువంటి చిన్న సాయం అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు అనేక మందికి ప్రభుత్వంతో మాట్లాడి వనపర్తి ప్రజలకు సేవ చేస్తున్న మహానుభావుడు తూడి మేగా రెడ్డి కి మా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ ఎమ్మెల్యే సమయం ఎంతవరకు ఉన్నదో అంతవరకు మీరు పేద ప్రజలకు ఈ లాంటి సేవ చేయాలని మిగతా నాయకుల కన్నా మీరు ముందుండాలని కోరుకుంటున్నా అని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్ ఒక తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,జనవరి 10, ఆత్మకూర్ :**




మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు నూతన ఆక్సీజన్ పార్క్ ను, మున్సిపల్ పార్క్ ను, స్ట్రీట్ లైట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ శశిధర్ తాసిల్దార్, ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి కౌన్సిలర్లు మహేశ్వరి, అశ్విన్ కుమార్ మండ్ల రామకృష్ణ, చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్, రహమతుల్ల, తులసీ రాజ్, నల్లగొండ శీను, గంగాధర్ గౌడ్, విజయలక్ష్మి,రఫీ, నాగేశ్వర్ గాలి పంపు శీను విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో సీట్ల కోసం లొల్లి

- **జుట్లు పట్టుకుని తన్నుకున్న మహిళలు**

**టీ మీడియా, జనవరి 10, వనపర్తి బ్యూరో :**



ఆర్టీసీ బస్సులో సీట్ కోసం మహిళలు ఘర్షణ పడిన ఘటన వనపర్తి జిల్లా ఖిల్లాగణపురం ప్రయాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు పరస్పరం చీపురు కట్టలతో, కర్రలతో దాడి చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. చివరకు తోటి ప్రయాణికులు కలగజేసుకుని అతి కష్టం మీద వారిని చెదరగొట్టడంతో కథ సుఖాంతమైంది.

**ఇదీ జరిగింది**

మహబూబ్‌నగర్ నుంచి వనపర్తికి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహిళలు సీట్ కోసం బస్సులోనే గొడవపడ్డారు. బస్సు బస్?స్టాప్? వద్దకు రాగానే అందులో నుంచి దిగిన కొందరు మహిళలు వెంటనే పరస్పరం దాడి చేసుకోవడం మొదలుపెట్టారు. జుట్లు పట్టుకుని చీపుర్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. తోటి ప్రయాణికులు కలుగజేసుకుని మహిళలను చెదరగొట్టారు.

# తొక్కిసలాట బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు

- **తొక్కిసలాట ఘటనపై స్పందించిన టీటీడీ ఛైర్మన్**

**టీ మీడియా, జనవరి 10,తిరుపతి :**



వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బాధ్యులను ఉపేక్షించే ప్రసక్తే లేదని టీటీడీ ఛైర్మన్? బీఆర్? నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి అన్నమయ్య భవన్?లో టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వివరాలను వెల్లడించారు. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశామన్నా ఆయన శనివారం బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తామని తెలిపారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఘటనపై ఇప్పటికే న్యాయవిచారణకు సీఎం ఆదేశించారని, తప్పిదం ఎలా జరిగిందనే దానిపై న్యాయ విచారణ త్వరగా పూర్తిచేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

**పది రోజుల పాటు తెరిచే ఉండనున్న వైకుంఠ ద్వారాలు**

ఘటనపై ఇప్పటికే న్యాయవిచారణకు సీఎం ఆదేశించారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై న్యాయ విచారణ జరుగుతుంది. విచారణ త్వరగా పూర్తిచేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్తాం. తొక్కిసలాట వంటి ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తాం. ఘటనకు సంబంధించి ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు. చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని మా దృష్టికి వచ్చింది అని బీఆర్ నాయుడు టీటీడీ ఛైర్మన్ ఎవరో ఏదో మాట్లాడితే స్పందించాల్సిన అవసరం లేదు : ఇలాంటి ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తామని వివరించారు. ఘటనకు సంబంధించి ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. తొక్కిసలాట ఘటనపై క్షమాపణ చెప్పడంలో తప్పులేదన్న ఆయన క్షమాపణ చెప్పినంత మాత్రాన బతికిరారు కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో ఏదో మాట్లాడినంత మాత్రాన స్పందించాల్సిన అవసరం లేదని, తప్పిదం జరిగింది ఎలా జరిగిందో విచారణ చేయిస్తామని తెలిపారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ అన్నారు.




# ఆర్కేపీలో అస్మిత ఖేలో ఇండియా

- **రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్**

**టీ మీడియా, జనవరి 10, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్లో నాలుగు జట్లు పాల్గొనగా కేర్ ఫుట్ బాల్ అకాడమీ 04 గోల్స్ తో గెలుపొందడం జరిగింది. హకీంపేట్ జట్టు 2 గోల్స్ తో విజయం సాధించింది. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మునిసిపల్ కమీషనర్ గద్దె రాజు, చైర్ పర్సన్ జంగం కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ క్రీడా పోటీలు అస్మిత రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ మన క్యాతనపల్లి మునిసిపాలిటీ లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. దీనికి కృషి చేసిన ఆర్గనైజర్స్ కి అభినందనలు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. చదువుతో పాటుగా క్రీడల్లో రాణించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు, తదితరులు పాల్గొన్నారు.